తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
శుక్రవారం 26 ఆగస్టు 2022 8 పేజీలు





## హిందుత్వాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం



హిందుత్వాన్ని అడ్డుపెట్టుకుని మునుగోడులో రాజకీయం చేస్తున్నారని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు కె. శివకుమార్ అన్నారు. మునుగోడు బరిలో యుగ తులసి కొత్త రక్తం కొత్త రాజకీయం అనే గోడపత్రికలను విడుదల చేశారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు

**నల్లగొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

ప్రశాంత వాతావరణంలో గణేష్ చతుర్థి, నిమర్జనం ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత అధికారులు, శాంతి కమిటీ సభ్యులు, సూచనలు, సలహాలు అనుసరించి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గణేష్ చతుర్థి, నిమజ్జన ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, శాంతి కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ శాంతి సంఘం సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఆయన సూచించారు. విగ్రహాల ఏర్పాటుకు పోలీస్‌శాఖ అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ మండపాలలో ఏలాంటి ప్రమాదాలు జరగకుడా మండపాలు నాణ్యమైన వైరింగ్ ఏర్పాటు చేసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యుత్‌శాఖ నుండి రూ.1000 డిడి కట్టి విద్యుత్ సరఫరాకు మండపాలు ఏర్పాటు చేసే వారు అనుమతి తీసుకోవాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రతి మండపాన్ని సందర్శించి ప్రమాదాలు జరగకుండా టెక్నికల్‌గా సూచనలు అందించి విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. విగ్రహాలు పెట్టే మండపాలను నెంబరింగ్ చేయాలన్నారు. నిమజ్జన ప్రాంతాలు ఆర్డీఓలు, పోలీస్‌శాఖ, శాంతి కమిటీ ఉత్సవ కమిటీ సభ్యులతో చర్చించి అన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద అర్అండ్‌బి శాఖ బారికేడింగ్, తగినన్ని క్రేన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రాంతంలో ఏర్పాటు ప్రమాదాలు జరగకుండా నిమజ్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపాలిటీలలో, గ్రామాలలో మండపాల వద్ద నిమజ్జనం వద్ద శానిటేషన్ నిర్వహించాలన్నారు. నిమజ్జనం రోజు తాగునీటి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ, వైద్య బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు ఆయా శాఖల తరపున పూర్తి సహకారం అందిస్తామన్నారు. నిమజ్జనం రోజున ఎక్కువ సంఖ్యలో ప్రజలు గుమ్మికూడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కోవిడ్ నిబంధన దృష్ట్యా ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు మాస్కులు తప్పనిసరిగా ధరించాలన్నారు. విగ్రహాల వద్ద ఫైరింగ్ జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్‌పి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ముఖ్యంగా ఉదయం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే మైక్‌లను ఉపయోగించాలన్నారు. డిజేలకు ఎటువంటి అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, భాస్కర్‌రావు, ఆర్డీఓలు, పోలీస్ అధికారులు, వివిధ



## కాంగ్రెస్ అభ్యర్థి ఫిక్స్...!

**మునుగోడు, ఆగస్టు 25 ప్రభాతవార్త**

హమ్మయ్యా... సస్పెన్స్ వీడింది.. ఎట్టకేలకు మునుగోడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఫిక్స్ అయ్యారు. బిజెపి అభ్యర్థి ముందుగానే ఫిక్స్ కాబట్టి ఆ పార్టీ అలకల భాద లేదు. దీంతో ప్రచారంలో దూసుకుపోతుంది. టిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాత్రం అభ్యర్థి ఎంపిక విషయంలో కసరత్తుల మీద కసరత్తులు చేస్తున్నాయి. కరవమంటే కప్పకు కోపం..విడవమంటే పాముకు కోపం అన్న చందంగా మారింది. ముఖ్యంగా కాంగ్రెస్ పరిస్థితి. ఇద్దరి పేర్లు తుది జాబితాకు వచ్చాయి. వారిద్దరిలో ఎవరిని ఎంపిక చేసినా మరొకరికి ఆగ్రహం వచ్చి తీరుతుంది. నొప్పించక తానొవ్వక అన్న సూత్రమా ఇక్కడ పనికిరాదు. ఎవరినో ఒకరిని పక్కాగా నొప్పించాల్సి వస్తుంది. అప్పుడు వేరొకరు రివర్స్ అయ్యే ప్రమాదం ఉంది. దీంతో అనేక తర్జన భర్జనల మీదట చివరకు ఒక పేరును కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి మాణిక్యం ఠాగూర్, టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిలు ఫిక్స్ అయ్యారు. ఆశావహులతో మాణిక్యం ఠాగూర్, రేవంత్ చర్చలు సఫలమయ్యాయి. పాల్వాయి స్రవంతి పేరు దాదాపు ఖరారైంది. దీంతో నివేదికను టిపిసిసి అధిష్టానానికి నివేదిక పంపింది. ఇకపై ప్రశాంతంగా కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంపై దృష్టి సారించనుంది. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానం సైతం మునుగోడు ఉప ఎన్నికపై దృష్టిసారించినట్లు తెలుస్తుంది.



పాల్వాయి స్రవంతిరెడ్డి

# హిండీస్ ల్యాబ్ ఎదుట ఆందోళన



నిరసనకారులను అరెస్టు చేసి డిసిఎంలో స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమ సంఘటనపై ప్రభుత్వం విచారణ జరపాలని, క్షతగాత్రులకు పరిశ్రమ యాజమాన్యం మెరుగైన వైద్యం అందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పరిశ్రమ ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి తెరాస కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, ఎమ్మార్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, పంది నరేష్, బిజెపి నాయకులు అనుమోజు రామాచారి, పర్యావరణ పరిరక్షణ వేదిక నాయకులు చీమల శ్రీనివాస్, గౌరెల కాపరుల సంఘం అధ్యక్షుడు బైకాని నాగరాజు యాదవ్, ఏర్పుల శ్రీశైలం, చిరగోని శ్రీను, గోలి సాయికిరణ్‌లతో పాటు పలువురిని అరెస్టు చేసి నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం విడుదల చేశారు. పరిశ్రమ ఆవరణలో ముగ్గురు సిఐలు ఆరుగురు ఎస్‌ఐలు, 50 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు నార్కెట్‌పల్లి సిఐ శివరాంరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఆందోళన కార్యక్రమాలు జరగకుండా జాతీయ రహదారి నుండి పిట్టంపల్లి వెళ్లే దారిలో ఉదయం నుండి మధ్యాహ్నాం వరకు భద్రత కట్టుదిట్టం చేశారు. అనంతరం సిపిఎం, కాంగ్రెస్,బిజెపి నాయకులు వేర్వేరుగా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర నాయకులు తుమ్మల వీరారెడ్డి, జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు, ఆరూరి శ్రీను, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, సర్పంచ్ సామిడి మోహన్‌రెడ్డి, బోయపల్లి వెంకన్న, పొట్లపల్లి నర్సింహ, రూపని లింగస్వామి, కూరెళ్ల శ్రీను పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

హిండీస్ ల్యాబ్ పరిశ్రమలో బుధవారం జరిగిన ప్రమాద ఘటనపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, గాయపడిన కార్మికులకు యాజమాన్యం మెరుగైన వైద్యం అందించి అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులోని హిండీస్ ల్యాబ్‌లో జరిగిన ఘటనలో భాదితులకు న్యాయం చేయాలని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పరిశ్రమ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిండీస్ ల్యాబ్ డి - బ్లాక్‌లో పనిచేసే కార్మికుల వివరాలను చెప్పాల్సిన బాధ్యత పరిశ్రమ యాజమాన్యం, ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ పరిశ్రమ యాజమాన్యానికి చెందిన మరో దశమి కంపెనీలో కూడా ఇటీవల ఇలాంటి ఘటనలు జరిగి కార్మికులు చనిపోయినా పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టిచాకిరీ చేయించుకోవడమే కాకుండా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు గుట్టు చప్పుడు కాకుండా భాదిత కుటుంబాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని, ప్రశ్నించే వారిని పోలీసులు అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, పార్టీ జిల్లా నాయకులు జిట్ట నగేష్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆరూరి శ్రీను, మండల నాయకులు కత్తుల లింగస్వామి, పంది నరేష్, దేశబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రియాక్టర్ పేలిన ఘటనలో గాయపడిన కార్మికుల ఆరోగ్యం

### పూర్తిగా కోలుకున్న నలుగురు,ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు కార్మికులు

**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

చిట్యాల మండల పరిధిలోని వెలిమినేడు గ్రామ శివారులో గల హిండీస్ ల్యాబ్ రసాయన పరిశ్రమలో బుధవారం సాయంత్రం రియాక్టర్ పేలిన ఘటనలో ఏడుగురు కార్మికులు గాయపడిన విషయం పాఠకులకు విదితమే. ప్రమాదం జరిగిన ప్రొడక్షన్ డి బ్లాక్‌లో మొత్తం 8 మంది కార్మికులు పనిచేస్తుండగా ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు గాయపడ్డారు. వీరిలో బీహార్ రాష్ట్రానికి చెందిన హెల్పర్ ఎండి వహీద్, ఝార్ఖండ్ రాష్ట్రానికి చెందిన హెల్పర్ మోహన్ లోహోరా, మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన హెల్పర్ రాజ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన డి బ్లాక్ ఇంచార్జి వెంకటరాంరెడ్డిలను నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్స అందించగా మరో ముగ్గురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్లాంట్ మేనేజర్ లక్ష్మారెడ్డి, ఝార్ఖండ్‌కు చెందిన హెల్పర్ బల్‌దేవ్, కర్ణాటకకు చెందిన హెల్పర్ శుభంల పరిస్థితి విషమంగా ఉండడంతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన ఏడుగురిలో ప్రస్తుతం నార్కెట్‌పల్లి కామినేనిలో చికిత్స పొందిన నలుగురు కోలుకున్నారని, యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు పరిశ్రమ ప్రతినిధి జనార్ధన్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణారెడ్డిలు తెలిపారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

పెద్దవూర, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని బసిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోన విష్ణువర్ధన్‌రావు, మన్నెం రంజిత్ యాదవ్‌లు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరాల కొండయ్య, మాజీ ఎంపిపి కూరాకుల అంతయ్య యాదవ్, వైస్ ఎంపిపి గోన వివేక్‌రావు, తుడుం రాకేష్, ఉపసర్పంచ్ తుడుం అంజయ్య, ఆకారపు లింగయ్య, తుడుం లింగయ్య, కమ్మంపాటి శ్రీనయ్య, వంగూరి లింగయ్య, ఈగల శంకరయ్య, తలారి లింగయ్య, విక్రమ్, సతీష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

శాలిగౌరారం, ఆగస్టు 25 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో మండలంలోని భైరవునిబండ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు రూ. 10 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్స్, మాస్కులు పంపిణీ చేశారు. ఇట్టి సామాగ్రిని లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఉపాధ్యక్షుడు ఒరుగంటి శ్రీనివాసరావు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ చిలుకూరి రామకృష్ణ, రీజనల్ చైర్‌పర్సన్ కోటే సతీష్‌కుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ రేపాల మదన్‌మోహన్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సర్పంచ్ దండా రేణుక అశోక్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. సామాగ్రిని సమకూర్చిన దాత ఒరుగంటి శ్రీనివాసులుకు పిఆర్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షుడికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కేతేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జ్యోతి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 57 సంవత్సరాలు నిండిన వృద్ధులకు నూతన వృద్ధాప్య ఆసరా ఫించన్ పథకం ద్వారా మంజూరైన ఫించన్ కార్డులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అధికారంలోకి వచ్చాక ఆసరా ఫించన్లు, నిరంతర ఉచిత విద్యుత్, ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన అథ్లెటిక్ క్రీడాకారులు

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఈ నెల 24,25 తేదీలో ఇందిరాగాంధీ స్టేడియం మెదక్‌లో జరిగిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 4 బంగారు పథకాలు, 5 వెండి పథకాలు, 2 కాంస్య పథకాలు సాధించి పథకాల పంట పండించారని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేష్, కోనేటి గోపాల్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. పథకాలు సాధించిన వారిలో అండర్ 18 బాలికల విభాగంలో ఎం.మల్లిక 3000 మీ, 1500 మీ ప్రథమ స్థానం, నిఖిత 2000 మీ స్టీపుల్ చేజ్ ద్వితీయ, 800 మీ తృతీయ, మిడ్లే రిలే విభాగంలో మల్లిక, నిఖిత, అక్షయ మరియు కావేరి ద్వితీయ స్థానంలో, అండర్ 18 బాలుర విభాగంలో చంద్ర శేఖర్ ప్రసాద్ 1500 మీ ప్రథమ, 2000 మీ స్టెపుల్ చేజ్ ప్రథమ, 20 సంవత్సరాలలోపు జూనియర్ మహిళలు, హిమసింధు షాట్‌పుట్ మరియు డిస్కస్ త్రో ద్వితీయ, అండర్ 16 బాలుర విభాగంలో నీలవేణి, నవీన్, ప్రకాష్, సాయికుమార్ మరియు నవదీప్‌లు తృతీయ స్థానం సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనుంజయ్, జిల్లా కోశాధికారి గోనురు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మాటూరి వినోద్, కె. వెంకటరమణ, టి.ఉపేందర్, సంయుక్త కార్యదర్శులు ఏ.అనిల్‌కుమార్, ఏ.యాదగిరి, కె.వీరేశం, కార్యవర్గసభ్యులు కబీరుద్దీన్, దేవేందర్, అజయ్‌కుమార్, వీణ, లావణ్య, గోపి, కరుణాకర్, ప్రదీప్, మహేష్, నరేందర్, గణేష్, కౌశిక్, గురునాధ్, నిఖిల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## రోటరీ క్లబ్ ప్రమాణస్వీకారోత్సవ వేడుకలు

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పట్టణంలోని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఫోర్ట్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం పట్టణంలోని వివేరా హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ చాప్టర్ ప్రజెంటేషన్, ఇన్స్టాలేషన్ కార్యక్రమాలు క్లబ్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, కార్యదర్శి పక్కీరు కొండల్‌రెడ్డి, కోశాధికారి అనీస్ మెమన్‌తో పాటు కార్యవర్గ సభ్యులను నిర్వహించారు. తాళ్ల రాజశేఖర్‌రెడ్డి 3150 జిల్లా, టి.రంగయ్య మాజి గవర్నర్ 3150, ఎన్‌వి హనుమంతరెడ్డి చైర్మన్ 3150, వంగాల రమేష్ మాజి గవర్నర్ 3150, ఎంపాల బుచ్చిరెడ్డి చైర్మన్ మెంబర్‌షిప్ ఎక్సటెన్షన్ తెలంగాణ రిజియన్, గద్దం జ్ఞాన ప్రకాష్‌రెడ్డి అసిస్టెంట్ గవర్నర్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రోటరీక్లబ్ అధ్యక్షులు మందడి వెంకటరెడ్డి, కార్యదర్శి వారాల రామకృష్ణరెడ్డి, కుంట కర్నాకర్‌రెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ బాలాజి, భువనగిరి క్లబ్ మాజి అధ్యక్షులు తదితరులతో పాటు సద్ది రాఘవేందర్‌రెడ్డి, పోరెడ్డి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

మునుగోడు, ఆగస్టు 25 ప్రభాతవార్త

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఎరుకల కులస్తులకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ఎరుకల హక్కుల పెరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు డిమాండ్ చేశారు. గురువారం మునుగోడులో జరిగిన ఎరుకల మునుగోడు మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పందుల సొసైటీకి రూ. 50 లక్షలు రుణం మంజూరు చేయాలని కోరారు. అంతే కాకుండా చట్టసభల్లో తగిన ప్రాధాన్యత కల్పించేందుకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, దళితులకు ఇస్తున్నట్లుగానే ప్రతి ఒక్క ఎరుకల కుటుంబానికి మూడెకరాల వ్యవసాయ భూమి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష భాస్కర్, అంగిడి ఎల్లయ్య, మానుపాటి అశోక్, రుద్రాక్ష సైదులు, మానుపాటి ముత్తయ్య, పెద్ద నర్సింహ, చిన్న నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ముస్లిం సమాజాన్ని కించపరుస్తూ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని లేకుంటే ఆయన శాసన సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని గురువారం పట్టణ ఏసిపి, సిఐలకు యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు అవేజ్ చిస్తి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా రాజాసింగ్ మత విద్వేషపూర్వక చర్యలకు పాల్పడుతూ వ్యాఖ్యలు చేసి మతసామరస్యానికి విఘాతం కలిగిస్తున్నారని, షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదని, పీడి యాక్టు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి.మాజర్, కౌన్సిలర్ ఎండి.సలావుద్దీన్, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ రషీద్ హుస్సేన్, ఎండి.బురాన్, ఎండి.అజహార్, ఎండి.ఎజాజ్, బషీర్,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్ మెస్ చార్జీ ధరలను వెంటనే పెంచాలని, రెండు సంవత్సరాల ఫీజు బకాయిలు 3300 కోట్లు విడుదల చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగోర్ల మోది రాందేవ్ డిమాండ్ చేశారు. గురువారం బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయ ముట్టడి నిర్వహించి ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్ రేట్లు పెంచాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజి యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని దీనివల్ల బిఈ, బిటెక్, ఫార్మసి ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ, పిజి, డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని, విద్యార్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారన్నారు. చదువు ద్వారా పేద కులాల్లో చైతన్యం పెరిగి రాజ్యాధికారం దిశగా ఉద్యమాలు వస్తాయని బయపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసి ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బీసి వెంకట్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల రాజు, బిసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం రవికుమార్, బిసి విద్యార్థి సంఘం జనరల్ సెక్రెటరీ ఉడుదల రమేష్, బలాజీ నాయక్, దత్తా నాయక్, మానస, ఉష్రీ, వినోష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మండపాలకు తరలి వెళ్తున్న విఘ్ననాధులు

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఈ నెల 31న వినాయక చవితి సందర్భంగా వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్న నేపథ్యంలో విఘ్ననాధులు మండపాలకు తరలి వెళ్తున్నారు. చిన్న వినాయకులతో పాటు, పెద్ద పెద్ద వినాయకులను హైదరాబాద్ దూల్‌పేట్, కొత్తపేట్, ఉప్పల్, ఘట్కేసర్ తదతర ప్రాంతాల నుండి పెద్ద పెద్ద వినాయకులను మరియు రంగు రంగులతో కూడిన వినాయకులను తరలిస్తున్నారు. ఈ నేపద్యంలో భువనగిరి పరిసర ప్రాంతాల్లో మరియు భువనగిరి బైపాస్ రోడ్డుపై వినాయకుల తరలింపు కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంటుంది. త్వరలో జరిగే విఘ్ననాధుడు వినాయకుని ఉత్సవాలు ఏర్పాటుకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖవారు పూర్తి అప్రమత్తతో ఉన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు వారాంతర సెలవులు ఇవ్వాలి

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టాలు అమలు చేయకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే వారాంతపు సెలవులు, పండుగ సెలవులు ఇవ్వకుండా వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని కార్మిక చట్టాలు అమలు చేయాలని ఒక పూట పనివిధానాన్ని అమలు చేసి అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు మాయ కృష్ణ, లక్ష్మీనారాయణ, రాజయ్య, వెంకటయ్య, కుమార్, శాంతమ్మ, నీల, అనిత, నర్సమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్‌లో రేకుల షెడ్డు కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :



మండలంలోని అనంతారం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ మరియు ప్రాథమిక పాఠశాలలో శ్రీలోగిల్లు ఎండి మాధవరెడ్డి సహకారంతో సర్పంచ్ పాలకవర్గం సహకారంతో హైస్కూల్‌కు, ప్రైమరీ స్కూల్‌కు రేకుల షెడ్డు కోసం రూ.10 వేలు హైస్కూల్, 10 వేలు ప్రైమరీ స్కూల్ కోసం రూ.20 వేలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం మల్లికార్జున్, ఉపసర్పంచ్ విటల్ వెంకటేష్, కట్కూరి వేణు, ఎర్ర మహేష్, చిగురుపల్లి మంగమ్మ, కల్లెం ఇంధిరా, పసల ఆరోగ్యమ్మ, కోఆప్షన్ సభ్యులు పాదరాజు శ్యాంలాల్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయ, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సబిత తదితరులు పాల్గొన్నారు.

## వడపర్తి గ్రామంలో పెన్షన్‌ల పంపిణి



భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

మండలంలోని వడపర్తి గ్రామంలో 57 ఏళ్ల దాటిన వారికి పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పెన్షన్‌ల కార్యక్రమం నిర్వహించాలని, అర్హులైన ప్రతీ ఒక్కరికి పెన్షన్‌లు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంచికల్‌పహాడ్ గ్రామంలో ఎమ్మెల్యే ఎల్ఓసి అందజేత

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య సదుపాయం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తుండగా గురువారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో పెంచికల్ పహడ్ గ్రామానికి చెందిన దొంతోజు బ్రహ్మాచారికి ఎల్ఓసి క్రింద రూ.లక్ష మంజూరు కాగా మండల అధ్యక్షులు జనగాం పాండు, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు సిలివేరు యేసు, గ్రామశాఖ అధ్యక్షులు గోపె నర్సింహ, యువజన విభాగంగా అధ్యక్షులు సిలివేరు మదు తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లను పంపిణి చేసిన ప్రమోద్‌కుమార్

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

ఆసరా పెన్షన్‌లను గురువారం 10వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసందానంతో ప్రకటించిన ఆసరా పెన్షన్‌ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి పెన్షన్‌లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని, అలాగే అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి డబుల్ బెడ్‌రూం మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమానతుల్ల, చంద్రమౌళి, సత్తిరెడ్డి, సూర్యకళ, ఊదరి లక్ష్మయ్య, సర్వేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

పురపాలక పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన లబ్దిదారులకు గురువారం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. కొండమడుగు పోచయ్యకు రూ.36 వేలు, మునుకుంట్ల సునిత రూ.24 వేలు, ఒంటెద్దు పోచయ్య రూ.19,500, కిష్టయ్యకు రూ.17 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు.

## భువనగిరి పెద్ద చెరువు వద్ద గంగమ్మ తల్లికి పూజలు

భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పెద్ద చెరువు అలుగు పోస్తున్న సందర్భంగా గంగమ్మ తల్లి పూజలు చేసి పిసిసి మాజి కార్యదర్శి, జిల్లా ప్లానింగ్ బోర్డు మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఊదరి లక్ష్మి సతీష్ యాదవ్, అజీముద్దీన్, పచ్చాల జగన్‌మోహన్, సలావుద్దీన్, మాజి పాదిఖాన చైర్మన్ సయ్యద్ ముల్తానీష ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## వేములకొండకు వెళ్ళే బస్సును పునరుద్ధరించాలి



రామన్నపేట, ఆగస్టు25 ప్రభాతవార్త

రామన్నపేట నుండి వేములకొండ వైపుకు వెళ్ళే ఆర్.టీ.సి బస్సును పునరుద్దరించాలని కోరుతూ మండలంలోని శోభనాద్రిపురం సి.పి.యం గ్రామశాఖ అద్వర్యంలో గురువారం స్దానిక తహసీల్దారు వలిగొండ ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్బంగా పార్టీ మండల కమిటీ సభ్యులు యం.డి రషీద్, శాఖ కార్యదర్శి గోగు లింగస్వామిలు మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా గ్రామాలకు బస్సు రాకపోవడంతో ప్రయాణికులు, విద్యార్దులు తీవ్రంగా ఇబ్బ ందులు ఎదర్కుంటున్నారని, పత్తిని తీసేసమయం కావడంతో ఆటోల సౌకర్యం లేక వివిధ పనులపై మండల కేంద్రానికి ఇక్కడి ప్రజలు రాలేకపోతున్నారని వారు తెలి పారు. నీర్నెంల, లక్ష్మాపురం, శోభనాద్రిపురం, వేములకొండ గ్రామాల నుండి సుమారు 250 మంది విద్యార్దులు బస్సుసౌకర్యం లేకపోవడంతో మండల కేంద్రా నికి చేరుకోలేక ఆర్దికభారాన్ని మోయలేక చదువులకు దూరమైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆర్.టీ.సి అధికారులు చొరవ తీసుకుని బస్సును పునరుద్దరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ కొమ్ము అంజమ్మ, నాయకులు కొమ్ము అంజయ్య, తాడూరి కృష్ణ, బొడిగె వెంకన్న, నల్లబోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే లింగయ్య



రామన్నపేట, ఆగస్టు25 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఎస్.జ్యోతి ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆమెకు అత్యవసర వైద్యసేవల నిమిత్తం లక్ష రూపాయల సి.యం రిలీఫ్‌ఫండ్‌ను స్దానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో మంజూరు కావడంతో గురువారం ఎమ్మెల్యే బాదిత కుటుంబసభ్యులకు ఎల్.వో.సి చెక్కును అందజేశారు. ఆయన వెంట గ్రామసర్పంచి అప్పం లక్ష్మీనర్సు తదితరులు ఉన్నారు.

## ముమ్మరంగా సభ్యత్వాల నమోదు




మిర్యాలగూడ రూరల్, అగస్టు 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలంలోని ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు సభ్యత్వాలను నమోదు చేసి అందజేస్తున్నట్లు టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాస్‌చారిలు అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ టిఎస్‌యుటిఎఫ్ సంఘాన్ని బలోపేతం చేసేందుకు తమవంతు కృషి చేస్తామని, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయలక్ష్మిమ, జిల్లా అడిట్ కమిటి సభ్యులు అడావత్ చిన్నవెంకన్న, పాలావ్వయి శ్రీనివాసులు, అమరయ్య, కోటనాయక్, సైదులు, సేట్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల దీక్ష

చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నాయకులపై, కార్యకర్తలపై అక్రమ అరెస్టులు, దాడులు, నిర్బంధాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు గురువారం చిట్యాలలోని 10వ వార్డు 98వ బూత్‌లో తన నివాసంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు చికిలంమెట్ల అశోక్, ఎస్సీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు పురం ప్రశాంత్, మందడి మధుసూదన్‌రెడ్డి, బండగోని వెంకటరాములు, మహేష్, శివ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి పొందాలి: ఎస్ఐ శ్రీనివాస్

వేములపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:



ఈనెల 31 నుండి ప్రారంభం కానున్న వినాయక చవితి వేడుకల నిర్వహణకు స్టేషన్ పరిధిలోని గ్రామపంచాయితీలలో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు పోలీస్ అనుమతి పొందాలని వేములపల్లి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు గాను నిర్వాహకులు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఇందుకుగాను పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పూర్తి వివరాలను పోలీస్ సేవా కేంద్రంలో అందజేయాలన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు కేంద్రం పనిచేస్తుందన్నారు. పోలీసులు సూచించిన నిబంధనలతో పాటుగా సామాజిక దూరం పాటించి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడ క్రైం, అగస్టు 25 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన అసరా ఫించన్లను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పట్టణ వ్యాప్తంగా 2596 మంది లబ్దిదారులకు కొత్తగా అసరా ఫించనులు అందిస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ అసరా ఫింఛన్ల అర్హత వయస్సు 57 ఏండ్లకు తగ్గించి నెల నెలా ఫింఛను అందించడం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, హెచ్ఐవీ రోగులు, బీడి, నేత, గీతకార్మికులకు నెలకు రూ.2016, దివ్యాంగులకు రూ.3016లు అందిస్తున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ఒక్కటేనన్నారు. ఈ పథకం కింద మరో 8,400మందికి లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, తెరాస పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు , మెప్మా అధికారి బక్కయ్య, సిఇఒలు మామిడాల శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమణకు యత్నిస్తున్నారని అర్డీఓకు ఫిర్యాదు




మిర్యాలగూడ అర్బన్, అగస్టు 25 ప్రభాతవార్త

ఏండ్ల తరబడిగా సాగు చేసుకుంటున్న భూమిని అక్రమణకు యత్నిస్తున్నారని త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామానికి చెందిన గుంజ అలివేలు గురువారం అర్డీకు ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ అంజనపల్లి శివారు సర్వే: 377/3లో య 1.09ల భూమి వారసత్వంగా సంక్రమించిందని, కాగా శ్యాంసుందర్‌రెడ్డి, రాఘవరెడ్డిలు అనే వ్యక్తులు అట్టి భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని అరోపించారు. భూ అక్రమణలో భాగంగా నారుమడిలో గడ్డి మందు చల్లి పనికిరాకుండా చేశారని పేర్కొంది. దొంగ కాగితాలు తయారు చేసి రెండేళ్లుగా భూమి లాక్కొనేందుకు యత్నిస్తున్న వారిపై అర్డీఓ విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాల చిచ్చు

దాడిలో ఇంటి యాజమాని మృతి..



మిర్యాలగూడ క్రైం, అగస్టు 25 ప్రభాతవార్త

పెద్ద కుమారుడు, కోడలుతో మొదలైన ఘర్షణ చివరకు అత్తింటి కుటుంబ సభ్యుల దాడిలో ఇంటి యాజమాని మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం బొట్యానాయక్‌తండా గ్రామపంచాయతీలో గురువారం అలస్యంగా వెలుగు చూసింది. స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బొట్యానాయక్‌తండాకు చెందిన బాదావత్ బాలాజీనాయక్, లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమార్తె ఉన్నారు. ఈ నేపధ్యంలో పెద్ద కుమారుడు గోపి తండాకు చెందిన గౌతమితో వివాహం జరిగింది. అయితే సదరు గోపి, గౌతమి దంపతులకు తండ్రి బాలాజీనాయక్, తల్లి లక్ష్మి, సోదరుడు సైదులుకు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలోనే ఈనెల 18న మరోసారి ఘర్షణ చోటు చేసుకుంది. అంతా ఏకమై తమను కొడుతున్నారని గౌతమి అమె కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో గౌతమి తల్లిదండ్రులు భాణావత్ కృష్ణ-సుజాత, సోదరుడు నవీన్, బాబాయి రాము, బాలాజీ ఇంటికి చేరుకొని అతనిపై ఇతర కుటుంబ సభ్యులపై పైపులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో బాలాజీ తీవ్రంగా గాయపడగా అదే రోజు అసుపత్రికి తీసుకెళ్లారు. ఈనెల 24న సాయంత్రం పరిస్థితి విషమించగా హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు హత్య కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

## ఘనంగా బీపి మండల్ జయంతి

మండల సిఫార్సులను వెంటనే అమలు చేయాలి

- మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్



మిర్యాలగూడ రూరల్, అగస్టు 25 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో గురువారం యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్యయాదవ్ అధ్వర్యంలో బీపి బిందేశ్వర ప్రసాద్ మండల్ 104వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన బీపి మండల్ వెనుకబడిన వర్గాల పరిస్థితులపై అధ్యయనం చేసి 29 సిఫారుసులను కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తే కేవలం ఒకే ఒక ప్రతిపాదనను ప్రభుత్వాలు చేశాయని, మిగిలిన 28 సిఫారుసులను కూడా ప్రభుత్వం వెంటనే అమలు చేసి జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు నాయకులు సరాన్నల వెంకయ్యయాదవ్, అవర అశోక్, పసుల కాశీయాదవ్, కనెన్నబోయిన వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, ఎల్లబోయిన నాగరాజు, దారం మల్లేష్‌యాదవ్, కంచుగట్ల లింగయ్యయాదవ్, కట్టెబోయిన శ్రీనివాస్, డిబిఆర్‌యాదవ్, పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, గంటుల బిక్షంయాదవ్, మహేష్ తదితదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక అమరవీరుల స్థూపం వద్ద గురువారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నల్లమేకల వెంకయ్యముదిరాజ్ అధ్వర్యంలో బిపి మండల్ 104వ, కొరివి కృష్ణస్వామి 129వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాళ్లపల్లి రవి, వెంకయ్య, దశరథనాయక్, అశోక్, కోల సైదులుముదిరాజ్, జయరాజ్, దారం మల్లేష్‌యాదవ్, గుడిపాటి కోటయ్యయాదవ్, బంటు వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, నాగరాజు, బిక్షం, ఎర్రబెల్లి దుర్గయ్య, మురళి, జయమ్మ తది తరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ

చిట్యాల, ఆగస్టు 25 ప్రభాతవార్త

శ్రావణ మాస బోనాల ఉత్సవాల సందర్బంగా చిట్యాలలో భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను ఆనందంగా నిర్వహించుకున్నారు. పట్టణంలో ఉదయం నుండే పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలు తయారు చేసుకుని ఎత్తుకుని గ్రామ శివారులోని శ్రీ ముత్యాలమ్మ దేవత ఆలయంకు డప్పుచప్పుళ్లతో చేరుకుని అమ్మ వారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**మేళ్ళచెరువు ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో గురువారం జరిగిన ఆసరా పెన్షన్ల పంపిణీ సభ ప్రారంభ కార్యక్రమంలో శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యే బాధ్యతలను చేపట్టిన నాటి నుండి నేటివరకు రూ.4వేల కోట్ల నిధులతో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నామని అన్నారు. మేళ్ళచెరువు మండలంలో 1291మంది లబ్దిదారులకు నూతనంగా ఆసరా పెన్షన్‌లు అందజేస్తున్నామని తెలిపారు. 492 పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ అనేక విధాలుగా మేలు చేస్తున్నామని అన్నారు. ఈ సభలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చా గంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, మార్కెట్ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బండారుపల్లి రామకృష్ణ, అన్నెపంగు పెద శంభయ్య, బుస్సా లక్ష్మిశ్రీనివాసరావు, మారిశెట్టి శివరాణి, సోమిరెడ్డి మంగమ్మ, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు పాల్గొనా న్నరు.

## సొంత భూమిలో రేకులు, గేట్లు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

**తిరుమలగిరి ఆగష్ట్ 25 ప్రభాతవార్త**



భూమి కొనుగోలు చేసి దానిలో ప్రహరీ ఏర్పాటు చేసిన రేకులను హైద్రాబాద్ నుండి రౌడాలతో వచ్చి జెసిబితో ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు చేశామని తిరుమలగిరి ఎస్ఐ ఎం.శివకుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలకేంద్రానికి చెందిన వీరెల్లి కృష్ణమూర్తి కృష్ణాంజలి 21 మందిని హై ద్రాబాద్ నుండి రౌడీలను రాత్రివేళలో తీసుకు వచ్చి ఇమ్మడి సోమనర్సయ్య కొనుగోలు చేసిన భూమిలో రేకులనుధ్వంసం చేశారని తెలిపారు. తమకు వచ్చిన సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. ఇ మ్మడి సోమనర స య్య ఫిర్యాదు మేరకు వీరెల్లి కృష్ణమూర్తి కృష్ణా ంజలి హైద్రాబాద్ నుంచి 21 మందిపై కేసు నమోదు చేశామని తెలిపారు. మా భూమిపైకి మేం వెళ్ళాం....తమ సొంత భూమిని సోమనర్సయ్యకు అమి ్మన మాట వాస్తవమే గానీ మాకు పూర్తిగా డబ్బులు చెల్లించనందుకు మా భూమి పైకి మేం వెళ్లామని వీరెల్లి కృష్ణాంజలి తెలిపారు. మోతూ ్కరు రోడ్డులో సర్వే.నెం.475/ఇ5, 477/అ లలో మెయిన్ రోడ్‌కు 20 గుంటల స్థలం ఉంది. దానికి ఇమ ్మడి సోమనర స య్య అనే వ్యాపారి రూ.2 కోట్ల 70 లక్షలకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని, కోటి రూపాయలు చెల్లించి మిగిలిన డబ్బులు ఇవ్వకుండానే స్థలాన్ని కబ్జా చేయడంతో ఈ నెల 24న రాత్రి సోమనర్సయ్య ఆక్రమించిన తన భూమిపైకి జెసిబిని తీసుకు వెళ్లా మని చెప్పారు. మాకు ఇవ్వవలసిన మిగిలిన డబ్బులు ఇప్పటి మార్కెట్ విలువ ప్రకారం ఇస్తే ఊరుకుంటామని తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



**మఠంపల్లి ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సం ఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్రోక్తంగా నిర్వహించిన అ నంతరం తీర్ధప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజ య్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ



**నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు రూ.24 వేల విలువ గల క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సం ్వతోముఖాభివృద్ధి కి క్రీడలు దోహదపడతాయని, విద్యార్థులు క్రీడలలో రాణించాలనే లక్ష్యంతో లయన్స్‌క్లబ్ క్రీడాసామాగ్రి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలన్నారు. లయన్స్‌క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి రూ.4 వేలు, జోన్ చైర్మన్ బట్టు మధు రూ.4 వేలు, బొబ్బర్ల పురుషోత్తంరెడ్డి రూ.8 వేలు విరాళంగా ఇ వ్వగా క్రీడాసామాగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారి జిలకర రామస్వామి, ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాసరావు, సభ్యులు కం దిబండ శ్రీనివాసరావు, సైదులు, లింగ ్బోయిన రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.బాలు, సైదానా యక్, వెంకట్, నర్సయ్య, కట్టె మాధవి, జ్యోతి, శీనయ్య, సాంబయ్య, అరుణ, అక్కయ ్యబాబు, దొండపాటి విజిత, బుడిగ హుస్సేన్, నాగండ్ల నర్సింహారావు, వెంకటేశ్వరరావు, రషీద్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి



**గ్రామీణ జర్నలిస్టుల సొంతింటి కలను నెరవేర్చాలి**

**సూర్యాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

హైదరాబాద్ నగరజర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తూ సుప్రీం కోర్డు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎస్.వి. రమణ తీర్పు ఇవ్వడం హర్షణీయమని టెంజు రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డిలకు నా ధన్యవాదాలు చెబుతూ వారి చిత్రపటాలకు గురువారం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణ జర్నలిస్టుల పోరం తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉందన్నారు. హైదరాబాద్ జర్నలిస్టుల సమస్యను పరిష్కరించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీస్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్లూబేహెచ్ 143 జాతీయ కౌన్సిల్ సభ్యులు గుండా శ్రీనివాస్‌గుప్తా, జిల్లా అధ్యక్షులు వజ్జ వీరయ్య, పట్టణ ప్రెస్క్లబ్ అధ్యక్షులు గుణగంటి వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు రాపర్తి కేశవ్‌గౌడ్, చల్లా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఆదివారం ఉదయం 8:30 గంటలకు పరీక్షా కేంద్రాలు చేరుకోవాలి**

**జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్**

**సూర్యాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

తెలంగాణ పోలీస్ శాఖలో భర్తీ చేయనున్న కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు నిర్వహించనున్న అర్హత రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ నెల 28వ తేదీ ఆదివారం నిర్వహించబడే కానిస్టేబుళ్ల అర్హత పరీక్షకు సంబంధించిన ఏర్పాట్లుపై సన్నాహక సమావేశాన్ని గురువారం జిల్లా కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని సమావేశ ప్రాంగణంలో రీజినల్ కోఆర్డినేటర్, పోలీస్ నోడల్ అధికారుల అధ్యక్షతన నిర్వహించారు.

## ఆసరా పెన్షన్లు ఆర్థికంగా భరోసానిస్తాయి



**చింతలపాలెం ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు ఆసరా పెన్షన్లు ఆర్థికంగా భరోసానిస్తాయని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలోని కళా ్యణమండపం ఫంక్షన్ హాల్‌లో మండలవా ్యప్తంగా 16 గ్రామపంచాయితీలలోని పెన్షన్లు మంజూరైన లబ్దిదారులకు గుర్తింపు కార్డులను పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57 సంవత్సరాలకు పెన ్షన్లను అందజేస్తున్న ఘనత సిఎం కెసి ఆర్‌దే అని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి వాటి అభివృద్ధికి అహరి ్నశలు కృషి చేస్తున్న గొప ్ప నేత అని కొనియాడారు. అంతకుముందు గాంధీనగర్‌తండాలో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్‌లాల్ మహరాజ్, ముత్యాలమ్మ తల్లి దేవాలయాల నిర్మాణాల భూమిపూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయాల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేస్తు ందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని వజినేపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ రామిశెట్టి కాళేశ్వరరావు భార్య రామిశెట్టి అనసూర్యమ్మను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుడిమలా ్కపురం గ్రామంలోని 6వ వార్డుకు చెందిన కొంత ్మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులను గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పా ర్టీలోకి చేరుతున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబీమా, రైతుబంధు, డంపింగ్‌యార్డు, హరి తహారం, పల్లెప్రగతి లాంటి తదితర పథ కాలను దేశంలోలేని విధంగా అమలు చేస్తున్న గొప ్ప నాయకుడని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొత్తమది ్ద వెంకటరెడ్డి, ఎంపిడివో గ్యామనాయక్, డిసిసిబి డైరెక్టర్ రంగా చారి, వైస్ ఎంపిపి పొల్నేడి శ్రీనివాసరావు, మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి లు సైదిరెడ్డి, మహత్యం, సర్పంచ్‌లు పద్మావతి, అరుణ, అయేషా, నాయకులు అమీర్‌సాహెబ్, మతీన్, లబ్దిదారులు తది తరులు పాల్గొన్నారు.

## యువత అప్రమత్తంగా ఉండాలి




**సూర్యాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

బారతదేశంలో స్వాత్రంత్ర్య వజ్రోత్సవాలు జరుపుకుంటున్న వేళ గత మూడు రోజులుగా హైదరాబాద్‌లో జరుగుతున్న సంఘటనలు బాధకలిగిస్తున్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆవేధన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని రెడ్ హౌస్‌లో జరిగిన డీసీసీ ఎక్సిక్యూటివ్ కమిటీ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా వచ్చిన ఆమె అనంతరం మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బిల్కిస్ కేసులో ఉన్న 11 మంది నిందితులను విడుదల చేయడం కన్నీళ్లు తెప్పిస్తున్నదని అన్నారు. మత ఘర్షణల పేరుతో మహిళపై దాడి చేసిన వారిని ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ రాజ్యాంగ సంస్థలను బ్రష్టు పట్టిస్తున్నారని ఈడి, సీబిఐ పేరు చెప్పి బ్యూరో ్క్రాట్లను, ప్రజా ప్రతినిధులను బెదిరిస్తున్నారని అన్నారు. తాజా పరిణామాల పట్ల హైదరాబాద్ యువత అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించింది.

## జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

జర్నలిస్టుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యవర్గసభ్యులు కొంజేటి సత్యనారాయణ విమర్శించారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల హక్కులను కాపాడేందుకు ఎంతో మంది ఉద్యమాలు చేసి అమరులైనారన్నారు. ఐజెయు కృషి ఫలితంగా రైల్వే సదుపాయాలు పునరుద్ధరించారని అన్నారు. అక్టోబర్ 29, 30, 31 తేదీలలో యూనియన్ జాతీయమహాసభలను తమిళనాడు రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్‌కార్డులు అందించాలని, ఇండ్లు, ఇండ్లస్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు ఎన్.నరేందర్, టివిఎల్, దాచేపల్లి దయాకర్‌రెడ్డి, బసవోజు శ్రీనివాసాచారి, కీతా రామనాథం, ధేనుమకొండ శేషంరాజు, ఆర్.పి.గౌడ్, పిల్లలమర్రి శ్రీనివాసరావు, పెందుర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గొల్లపల్లిలో ఘనంగా బోనాలు

- బోనమెత్తిన కంకణాల ప్రవీణ



**చింతపల్లి ఆగష్ట్ 25 ప్రభాతవార్త**

చింతపల్లి మండలపరిధిలోని గొల్లపల్లి గ్రామంలో గురువారం పెద్ద ఎత్తున మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికిఊర బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళ శిశు సంక్షేమశాఖ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి స్వగ్రామమైన గొల్లపల్లిలో ప్రతి ఏటా జరుపుకునే బోనాల సందర్భంగా ఈ సంవత్సరం కూడా అన్ని కులాల మహిళలు ఆ గ్రామంలో అమ ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే దైవంగా అమ్మవారిని కొలుస్తూ డప్పు వాయిదా ్యలతో పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని ర్యాలీగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. ప్రతి ఏటా జరుపుకునే బోనాలు ఆచారం ప్రకారం అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున వివిధ కుల సంఘాల మహిళలు ప్రతిరోజు ఒక గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషించదగ్గ విషయన్నారు. ఈ బోనాలు అమ ్మవారికి సమర్పించడం వలన పంటలు సమృద్ధిగా పండి, పాడిపశువులు చల్లగా ఉం డాలని అమ్మవారి దీవెనలు పొందుతున్నామని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం



**నాగారం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

నాగారం మండలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న విద్యుత్ ఏఈ రాజుల సతీష్ మరియు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ చందన లు బదిలీపై వెళ్తుండగా గురువారం నాగార మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి కూరం మణి వెంకన్న మాట్లాడుతూ మండల కేంద్రంలో సమర్థవంతంగా పనిచేసే సమస్యల పరిష్కారాన్ని కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన వారికి ఎక్కడికి వెళ్లిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, ఎంపీడీవో శోభారాణి, డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య, సర్పంచ్ లు గట్టు నరసింహారావు, కుంభం కరుణాకర్, కుంటపల్లి సుధాకర్, ఎంపీటీసీ లు వడ్డే పరుశరాములు , జంపాల శోభారాణి, మంజుల,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఎల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలి



**ఆలేరు టౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

వీఆర్‌ఎలకు పేస్కేల్ జీవో న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని అని బీజేపీ నాయకులు, బహదూర్ పేట మాజీ సర్పంచ్ జంపాల దశరథ, 6వ వార్డు అధ్య క్షులు వట్టిపల్లి రాములు అన్నారు. ఆలేరు మండల వీఆర్‌ఏ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారం నాటికి 32వ రోజుకు చేరుకున్నాయి. అనంతరం బీజేపీ శ్రేణులు సంఘీభావం తెలుపుతూ, ఈ సందర్భంగా మాట్లాడుతూ 55 సంవత్సరాలుపైబడిన వీఆర్‌ఏలకు వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలని, రిటైర్డ్ అయిన వీఆర్‌ఏలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీఆర్‌ఏల సంఘం అద్యక్షులు రాసమల్ల సంతోష్, ప్రధాన కార్యదర్శి బొమ్మల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కాసర్ల సురేష్, నాయకులు దయ్యాల సంపత్, పర్శి నరేష్, రాయపురం శ్రీనివాస్, కడకంచి శ్రీనివాస్, పల్లె సతీష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ కార్డుకి ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలి

**పెన్ పహాడ్, ఆగస్ట్ 25, ప్రభాతవార్త:**

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ను అనుసంధానం చేసుకోవాలని తహశీల్దార్ శేషగిరిరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఓటర్ కార్డు నెంబర్ కు ఆధార్ కార్డు నెంబర్తో అనుసంధానం తప్పక చేసుకోవలసినదిగా ఆదేశి ంచిదని తెలిపారు. కాబట్టి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క ఓటర్ తప్పక ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా కానీ,స్థానిక బిఎల్వోఓ వద్ద ఉన్న గరుడ యాప్ ద్వారా గాని, వారి వద్ద లభ్యంగా ఉన్న ఫారం 6బి ద్వారా కూడా అనుసంధానం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పించన్ల ఎంపికలో అర్హులకు అన్యాయం

**ఆలేరుటౌన్, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

మూడెళ్ల అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన ఆసరా పింఛన్లలో అర్హులకు అన్యాయం జరిగిందని ఆర్‌టీఐ ప్రచార సమితి జిల్లా అద్యక్షులు పులిపలుపుల మహేష్ అన్నారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధనవంతులకు పించన్లు దక్కగా అర్హులైన నిరుపేద రోజువారి కూలీలకు నిరాశయే మిగిలింది. అరు ్హల గుర్తింపు సర్వేలో అధికారులు పరదర్శకంగా నిర్వహించకపోవడం అధికార పార్టీ నాయకుల మితిమిరిన జోక్యంతో ఆసరా లబ్ధిఆరుల ఎంపిక అత్స వాస్తంగా వుందని అర్హులైన వారిని చనిపోయినట్టుగా చనిపోయిన వారు బ్రతికి ఉన్నట్టుగా చేయగా ఇపనపటికైనా మరోమారు సర్వే నిర్వహించి అర్హులు అయినా వారికి వెంటనే పిం చన్ మంజూరు చెయ్యాలని కోరారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

ఎమ్మెల్యే హాజరైతేనే ప్రజాప్రతినిధులు హాజరవుతున్న వైనం

ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరు కాని వైనంపై

ఎంఈఓ ను నిలదీసిన ప్రజా ప్రతినిధి

హాజరుకాని హెల్త్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ డిపార్ట్మెంట్



**నాగారం, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. సర్వసభ్య సమావేశం 11 గంటల కు జరగాల్సింది ఉండగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించకపోవడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది. ఫణిగిరి గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులకు హాజరై రిజిస్టర్లో సంతకం పెట్టి వెళ్ళిపోతున్నారని. మండల విద్యాధికారి పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని ఎంఈఓ ను సర్పంచ్ గట్టు నరసింహారావు సమావేశంలో నిలదీశారు. ఎంపీపీ మణి వెంకన్న మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె అన్నారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు పసునూరు పస్తాల నర్సింహులగూడెం మచిరెడ్డిపల్లి ఢీకొత్తపల్లి, ఎంపిటిసిలు ఈటూరు వర్ధమానుకోట 1 లు సర్వసభ్య సమావేశానికి గైరాజరయ్యారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, ఎంపీడీవో శోభారాణి ,ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య ,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా ఆధార్ అనుసంధాన ప్రక్రియ

**త్రిపురారం, అగస్టు 25 ప్రభాతవార్త**

కేంద్ర ఎన్నికల సంఘం మార్ గ్గదర ్శకాలకు అనుగుణంగా ఒక ఓటరు ఒకే పోలింగ్ బూత్‌లో నమోదు కావాలనే నిబంధనల మేరకు ప్రతి ఓటరు అదార్‌కారు ్డను ఓటు జాబితాకు అనుసంధానం చేసే ప్రక్రియ ముమ్మరంగా జరుగుతున్నటు ్ల తహశీలా ్ధర్ కెసి ప్రమీల తెలిపారు. గురువారం అమె మాట్లా ్డడుతూ మండలంలోని 48 పోలింగ్ కేంద్రాలో ్ల 33688మంది ఓటర్లకు గాను ప్రసు ్తతం సుమారు 7వేల మంది ఓటర ్లను అయా బూత్‌సా ్థయి అధికారులు అనుసందానం చేసినట్లు ్ల అమె తెలిపారు. 18ఏండు ్ల నిండిన ప్రతి వ్యకి ్త సంవత్సరంలో నాలుగు సారు ్ల ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించేందుకు అందరూ సహకరించాలన్నారు. అమె వెంట నాయబ్ తహశీలా ్ధర్ గాదె సైదులున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కంచర్ల జన్మదిన వేడుకలు



**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను తన స్వగ్రామమైన మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో టిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. టిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఆయన హాజరై ముందుగా స్థానిక శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి స్వామి వారి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. పలువురు ఆయనకు శాలువాలు కప్పి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంచర్ల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్యయాదవ్, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరిగౌడ్, ఉపసర్పంచ్ ఉయ్యాల లింగయ్యగౌడ్, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి దోటి భిక్షం, నాయకులు సుంకరబోయిన నర్సింహ, ఆవుల నర్సింహ, పాకాల నర్సింహ, లింగస్వామి, ఎండి బషీరుద్దీన్, మర్రి సురేష్, శివశెట్టి రమణ, ఆనగంటి సైదులు, సాగర్ల వెం కన్న, ఎలిమినేటి హరిప్రసాద్, బెల్లి మల్లేష్, సత్యనారాయణ, కొత్త లింగస్వామి, ఉయ్యాల చిన్న నాగరాజు, సాగర్ల గంగరాజు, ఏడుకొండల నర్సింహ, ఉయ్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## విపంచి ఫౌండేషన్ సౌజన్యంతో పెద్దకాపర్తిలో గ్రంధాలయం ప్రారంభం



**చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, సభ్యులు అనుముల అక్షయల సౌజన్యంతో స్థాపించిన పెద్దకాపర్తి గ్రంధాలయం, సమాచార కేంద్రాన్ని నార్కెట్‌పల్లి సిఐ కె. శివరాంరెడ్డి, జిల్లా గ్రంధాలయాల మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డిలు ప్రారంభించారు. ముందుగా విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, సభ్యురాలు అనుముల అక్షయలు సమకూర్చిన వెయ్యి పుస్తకాలు, దినపత్రికలు, ఫర్నిచర్‌ను గ్రంధాలయ నిర్వాహకులు నూతి వెంకటేష్‌కు అందజేశారు. ఈ సందర్బంగా సిఐ శివరాంరెడ్డి మాట్లాడుతూ గ్రామ యువత విపంచి ఫౌండేషన్ సహకారంతో గ్రంధాలయం ఏం ్పాటు చేయడం శుభపరిణామమనరి, యువత అనుకుంటే ఏదైనా సాధిస్తారని, గ్రామ అభివృద్దిలో ముందుండాలని సూచించారు. ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రంధాలయం ఏర్పాటు చేయడానికి యు వత ముందుకు వస్తే విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు, ఫర్నిచర్ అందజేస్తామని తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు గాదె వినోద్‌రెడ్డి పుస్తకాల బీరువా వితరణగా అందజేస్తానని హామీ ఇచ్చి మా ట్లాడారు. 2006లో గుండ్రాంపల్లి గ్రామంలో మలిదశ గ్రంధాలయ ఉద్యమం మొదలైందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి ముద్దసాని సీతారాంరెడ్డి, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఎన్‌జి కళాశాల గ్రంధ పాలకుడు దుర్గాప్రసాద్, హెచ్‌ఎం రామలింగాచారి, ఎఎంసి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం , ఏర్పుల నర్సింహ, విద్యా కమిటీ వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, లింగస్వామి, నాయకులు గుత్త లవక ుమార్, ఏర్పుల భాస్కర్, చింతకింది తిరుమలయ్య, బత్తుల శ్రీరంగం, ఆవుల జానయ్య, బాలగోని రాజు, తెల్సూరి సైదులు, శిరస్సు రవి, వెంకన్న, భిక్షం, వెం కన్న, లక్ష్మయ్య, లక్ష్మి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 1185 ఫించన్లు మంజూరు

**నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త**

మండలానికి కొత్తగా 1185 ఫించన్లు మంజూరైనట్లు ఎంపిడివో యర్రయ్య తెలిపారు. 877 మంది వృద్ధులకు, 250 మంది వితంతువులు, 46 మంది వికలాంగులు, ఏడుగురు కల్లుగీత కార్మికులు, ఐదుగురు ఒంటరి మహిళలకు ఫించన్లు మంజూరయ్యాయన్నారు. అందుకు సంబంధించిన కార్డులు ప్రభుత్వం నుండి జారీ అయ్యాయని, సెప్టెంబర్ 1, 2 తేదీలలో ఆయా గ్రామాలలో పెన్షన్లు లబ్దిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి




చిట్యాల రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

పాఠకుల అభిరుచులకు అనుగుణంగా గ్రామాల్లోని గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామానికి విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీనివాస్ సమకూర్చిన రూ. 2 వేల విలువైన వివేకానంద సాహిత్యం, జీవిత చరిత్ర పుస్తకాలను ఆయన ఫౌండేషన్ సభ్యురాలు అనుముల అక్షయతో కలిసి వెలిమినేడు గ్రంథాలయ వ్యవస్థాపకుడు పబ్బు దేవేందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గ్రంథాలయాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ఫౌండేషన్ స్థాపించిన తెలిపారు. ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయడానికి యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కూరెళ్ల నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ 104 జయంతి



హాలియా, ప్రభాతవార్త. అగస్టు 25ః

వెనుకబడిన కులాలను సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం విశేషంగా కృషి చేసిన మహానాయుడు బీపీ మండల్ అని బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జవ్వాజి వెంకటేశం, నాగార్జునసాగర్ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నడ్డి బాలరాజుయాదవ్ అన్నారు. గురువారం హాలియాలో బీపీ మండల్ 104వ జయంతిని బీసీ సంక్షేమ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా అయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఓబీసీ వర్గాల అభివృద్ధి కొరకె సూచనలు చేసిన మహావ్యక్తిని కొనియాడాను. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చెరుపల్లి ముత్యాలు, మన్నెం వెంకటేశ్వర్లు, కట్టెబోయిన అనిల్‌కుమార్, మన్నెం రంజిత్‌యాదవ్, గౌని రాజారమేష్‌యాదవ్, అల్లి పెద్దిరాజు, పిడిగం నాగయ్య, కొంగరి రవి, గడ్డం రమణయ్య, శంభయ్యచారి, అశోక్‌యాదవ మండలి రవికుమార్, కట్టెబోయిన సైదులు, అవులదొడ్డి గంగరాజు, సత్యానారాయణ, కిలారి కృష్ణ, పంగా లక్ష్మణ్, గోవింద్, తిరుపతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి రంగచార్య జయంతి



హాలియా, ప్రభాతవార్త. అగస్టు 25ః

అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అభ్యుదయ కవి దాశరథి రంగాచార్య 94వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు అకురాతి అమృతయ్య మాట్లాడుతూ నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలిచిన యోధుడు రంగాచార్య అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమ్, తుమ్మకొమ్మ రామకృష్ణ, తీగల మల్లీఖార్జున తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ అందజేత



హాలియా, ప్రభాతవార్త. అగస్టు 25ః

బీపీ మండల్ 104వ జయంతి సందర్భంగా ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడు పిల్లి బాలకృష్ణకి పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్‌ను జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో జవ్వాజి వెంకటేశం, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అర్వ అశోక్, మండలి రవికుమార్, కట్టెబోయిన సైదులు, నడ్డి బాలరాజు, మన్నెం వెంకటేశ్వర్లు, రాజారామేష్‌యాదవ్, రావుల శ్రీను, అవుదొడ్డి గంగరాజు, కుర్ర సత్యనారాయణ, కాశి, కిలారి కృష్ణ, బూడిద గోవింద్, పంగా లక్ష్మణ్, తిరుపతి, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ్‌లు ఉన్న ప్రతి చోట కంఠమహేశ్వరస్వామి గుడి నిర్మించుకోవాలి

కోదాడ రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

గౌడ సంఘీయులు ఉన్న ప్రతి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామి సురమాంబదేవిల గుడులు నిర్మించుకోవాలని గౌడ సంఘాల జెఎసి అధికార ప్రతినిధి కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవిల గుడి నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం కుల దైవాలను, గ్రామ దేవతలను పూజించుకోవడం ఆనవాయితీగా ఉందన్నారు. అదే విధంగా క ంఠమహేశ్వరస్వామి సురమాంబ తల్లి ఆశీస్సులు గౌడ్‌లకు ఎల్లప్పుడు లభించాలని పరమశివుని ప్రతిరూపం కంఠమహేశ్వరస్వామి అన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘీయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయల వీరస్వామి, ఎరగాని వెంకటేష్, పెద్దపోలు కొండలు, ఉసిరికాయల కొండలు, ఉపసర్పంచ్ జట్టి లచ్చిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పింగళి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రామాంజనేయులు, శివరత్నం, రఫీ, పెదపోలు పుల్లయ్య, ఎరగాని లక్ష్మయ్య, దాసు, సైదులు, శ్రీను, కొండలు, రమేష్, లాలయ్య, రాంబాబు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## విజయీభవ ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తక వితరణ

కోదాడ రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

ప్రాథమికోన్నత పాఠశాలలో విజయీభవ ట్రస్టు ఆధ్వర్య ంలో అన్నపురెడ్డి సైదిరెడ్డి ఆర్థిక సహకారంతో రూ. 7 వేలు విలువ గల నోట్ పుస్తకాలు, స్టేషనరీ, ఆట వస్తువులను ట్రస్టు ద్వారా అందజేశారు. గిరిజన ప్రాంతంలో పేద పిల్లలకు పుస్తకాలు అందిస్తున్న విజయీభవ ట్రస్టుకు ప్రధానోపాధ్యాయులు రామకోటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ట్రస్టు వ్యవస్థాపకులు చారుగండ్ల రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్యాంబాబు, సర్పంచ్ భూక్యా సైదా, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు భూక్యా కరుణ, సీనియర్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు వాసవి క్లబ్ చేయూత

కోదాడ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

పేదలను ఆదుకునేందుకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మీలా వాసుదేవ్ అన్నారు. గురువారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు సుదర్శన్ సూచనల మేరకు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వారి అవగాహన శక్తిని పెంపొందించడానికి రూ. 40 వేలు విలువ చేసే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్‌ను సంస్థ నిర్వాహకులు జగన్‌మోహన్‌రావుకు అందజేసి మాట్లాడారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సమాజంలో ఉన్న నిరుపేదలను ఆదుకునేందుకు ఎన్నో స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గత 14 సంవత్సరాలుగా ఆశ్రమం ఏరా ్పటు చేసి అనాథ పిల్లలు, మానసిక వికలాంగులకు సేవ చేస్తున్న జగన్‌మోహన్‌రావును ఈ సందర్భంగా అభినందించారు. పేదలను ఆదుకునేందుకు ఎల్లవేళలా వాసవి క్లబ్ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తోట శ్యాంప్రసాద్, రీజియన్ చైర్మన్ బిక్కుమళ్ల కృష్ణ, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

కోదాడ టౌన్, ఆగస్టు 25 ప్రభాతవార్త

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు, అన్ని కులాల, మతాల పెద్దలతో, ఉత్సవ కమిటీ సభ్యులతో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన మాట్లాడారు. గణేష్ మండపాల నిర్వహణకు పోలీసుల ద్వారా ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీలు విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద దొంగతనాలు జరగకుండా కమిటీకి చెందిన ఇద్దరు రాత్రి వేళల్లో నిద్రించాలన్నారు. నిమజ్జనాలు సైతం అన్ని విగ్రహాలు ఒకేరోజు జరిగే విధంగా ఉత్సవ కమిటీలు సమన్వయం చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలకు పోలీస్ శాఖ పూర్తి సహకారం ఇస్తుందన్నారు. గణేష్ మండపాలు ఉన్న వీధుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిఐ శివశంకర్, ఎంపిపి కవిత రాధారెడ్డి, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కనగాల నారాయణ, గౌరవ అధ్యక్షుడు ముత్తవరపు పాండురంగారావు, చల్లా విజయశేఖర్, నూనె సులోచన, పార సీతయ్య, కనగాల వెంకట్రామయ్య, కెఎల్ఎన్ ప్రసాద్, బుర్ర పుల్లారెడ్డి, నంబూరి సూర్యం, ఒరుగంటి ప్రభాకర్, గాధంశెట్టి శ్రీనివాసరావు, కుదరవల్లి బసవయ్య, రామినేని శ్రీనివాసరావు, ఒరుగంటి కిట్టు, నూనె శశిధర్, సాతులూరి హనుమంతరావు, వంగవీటి శ్రీనివాసరావు, గరినె కోటేశ్వరరావు, పైడిమర్రి కిట్టు, ఏపూరి రాజు, మహిమూద్, షేక్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి. రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఫీజు బకాయిలు ఇవ్వాలని, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, పక్కా భవనాలు నిర్మించాలని కోరారు. కెజి టు పిజి ఉచిత విద్య అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సబ్‌ప్లాన్ కింద ఫీజు బకాయిలు వస్తే కమీషన్‌లకై కాళేశ్వరం, మిషన్ భగీరథ అంటూ బడ్జెట్‌ను ప్రభుత్వం వృధా చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, నరేష్, గురుస్వామి, సతీష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం

నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 26న 13వ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో యర్రయ్య తెలిపారు. ఈజీఎస్‌లో భాగంగా ఏప్రిల్ 1, 2019 నుండి మార్చి 31, 2022 వరకు మండలంలో నిర్వహించిన పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, ఖర్చు చేసిన నిధులపై ఈ నెల 16 నుండి 25 వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం తనిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించినట్లు యర్రయ్య తెలిపారు. ఈ నేపధ్యంలో నేడు ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నందున ప్రజాప్రతినిధులు, అధికారులు, కూలీలు, ఉపాధి సిబ్బంది హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేయాలి

నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త

విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు మాసాలు గడిచినా విద్యార్థులకు సరిపడా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు సరఫరా చేయలేదని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి. శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని తెల్లబెల్లి, నడిగూడెం, ఎక్లాస్‌ఖాన్‌పేట, రామాపురం, చాకిరాల, రత్నవరం, వల్లాపురం, సిరిపురం గ్రామాల్లో గురువారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలన్నారు. కెజిబివి ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లకు కేటాయించిన మోడల్ స్కూల్స్, హాస్టళ్ల నిర్వహణ బాధ్యతలను తొలగించాలన్నారు. సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి తొడేటి బాబు, బుర్రి సత్యనారాయణ, రవీందర్, శ్రీధర్, శేఖర్, సైదులు, గోపయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండలంలోని వల్లాపురం గ్రామానికి చెందిన కొప్పెర వీరబాబు మృతి పట్ల కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. వీరబాబు మృతి బాధాకరమన్నారు. ఈ కార్య క్రమంలో నర్సిరెడ్డి, చంద్రయ్య, సురేష్‌ప్రసాద్, శ్రీనివాస్, వెంకన్న, రంగయ్య, వెంకట్రాములు, కోటయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భాదితుడికి ఎల్‌వోసి అందజేసిన ఎమ్మెల్యే

మునగాల, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆకుపాముల గ్రామానికి చెందిన నిరుపేద వేముల శివ కిడ్నీ సంబంధిత వ్యాధితో భాదపడుతున్నాడు. వైద్య చికిత్స నిమిత్తం హైద్రాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించగా ఆపరేషన్‌కు రూ. 1.50 లక్షలు అవుతుందని వైద్యులు తెలిపారని భాదితుడి తల్లిదండ్రులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమ ఆరోగ్య, ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో శివ స్నేహితుడు అప్పికట్ల ఉపేందర్ చొరవతో టిఆర్‌ఎస్‌వి పట్టణ అధ్యక్షుడు బొర్రా వంశీ నాని సహకారంతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు విషయాన్ని తెలియజేశామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద రూ. 1.50 లక్షల ఎల్‌వోసిని అందజేశారు. ఆపదలో ఆదుకుని తమ కుమారుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు జన్మ జన్మకు రుణపడి ఉంటామని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు సామూహిక వరలక్ష్మి వ్రతాలు

మునగాల, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేపాల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఈ నెల 26న సామూహిక వరలక్ష్మి వ్రతాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చివలూరి రామకృష్ణాచార్యలు, దేవాలయ చైర్మన్ పొనుగోటి రంగాలు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో వ్రతాల్లో పాల్గొని స్వామి, అమ్మ వారిల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. పూజలో పాల్గొనే వారు పూజా సామాగ్రి వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 97043 47422, 81859 25880 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# 32వ రోజుకు చేరిన విఆర్‌ఎల సమ్మె

నడిగూడెం, ఆగస్టు 25 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విఆర్‌ఎలు చేస్తున్న సమ్మె గురువారం 32వ రోజుకు చేరింది. పలువురు నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. నెల రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. ముఖ్యమంత్రి విఆర్‌ఎలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు శ్రీనివాస్, వెంకన్న, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# సైదమ్మ మృతి భాదాకరం

అనంతగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని చనుపల్లి గ్రామానికి చెందిన గరిడేపల్లి సైదమ్మ హఠాన్మరణం భాదాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం చనుపల్లిలో సైదమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఆయన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బుర్ర సుధారాణి, సర్పంచ్ గురవయ్య, ఉప సర్పంచ్ సైదులు, ధన్వంతరెడ్డి, భిక్షం, నాగిరెడ్డి, వెంకటరెడ్డి, మట్టపల్లి పుల్లయ్య, మట్టపల్లి సైదులు, సుంకరి పుల్లారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి



శాలిగౌరారం, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల షెడ్యూలును వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వల్లాల, అడ్లూరు, ఆకారం, శాలిగౌరారం, వడ్డిపాముల, భైరవునిబండ, ఎన్‌జి కొత్తపల్లి, మనిమద్దె, గురజాల, అంబారిపేట, తుడిమిడి పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు తక్షణమే పూర్తి స్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఎనిమిదేళ్లుగా ఉపాధ్యాయులకు బదిలీలు, ప్రమోషన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, అన్ని శాఖల్లో పదోన్నతులు పూర్తి చేసిన ప్రభుత్వం విద్యాశాఖలోని ఉపాధ్యాయులకు మాత్రం నేటి వరకు పదోన్నతులు, బదిలీలు చేపట్టలేదని, తక్షణమే బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై టిఎస్‌యుటిఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ రఫీ, రాగి రాకేష్‌కుమార్, సంఘం ప్రతినిధులు చక్రపాణి, శంకర్, తిరుమల్లయ్య, రాములు, శ్రీనివాసులు, జయసాగర్, కిషోర్, శ్రీహరి, రవికుమార్, రామకృష్ణారెడ్డి, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హిందుత్వం అడ్డుపెట్టుకుని మునుగోడులో రాజకీయం చేస్తున్న బిజెపి

బిజెపికి చిత్తశుద్ధి ఉంటే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

మునుగోడు బరిలో యుగ తులసి ఫౌండేషన్

మునుగోడు, ఆగస్టు 25 ప్రభాతవార్త

హిందుత్వాన్ని అడ్డుపెట్టుకుని మునుగోడులో రాజకీయం చేస్తున్నారని, బిజెపికి చిత్తశుద్ధి ఉంటే గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని యుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు కె. శివకుమార్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాచీన శివ రామాలయ క్షేత్రంలో శివకేశవుల స్వామి వారిని దర్శించుకుని మునుగోడు బరిలో యుగ తులసి కొత్త రక్తం కొత్త రాజకీయం అనే గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడు గెలుపు దేశానికి మలుపు ఇది గోవిందుడు ఇచ్చినటువంటి వరమని దీనికి ప్రజలు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటా తులసి మాత జగమంతా గోమాత ఇది యుగ తులసి విధానమని, ఒక మూగ జీవి పట్ల ముక్కోటి దేవతలు కొలువైనటువంటి దేవాలయం మన గోమాత ఇప్పుడే పరమశివుడు శివాలయం ఉన్నట్లు నందీశ్వరుడు పూజించుకుని శివుని ఆజ్ఞ తీసుకుని మునుల గడ్డ మునుగోడులో యుగ తులసి ఎందుకు పోటీ చేయాలన్నది విషయం మీకు తెలియజేయడానికి ఇక్కడకు రావడం జరిగిందన్నారు. ముక్కోటి దేవతలకు తల్లి లింటి గోమాతను అత్యంత కిరాతకంగా క్రూరంగా చంపేస్తున్నారని, వీటిని ఆపాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. యుగ తులసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ధర్నాలు, దీక్షలు, పాదయాత్రలు చేస్తున్నామన్నారు. సాక్షాత్ తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలో జరిగినటువంటి గోమాత సమయంలో గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని దేశవ్యాప్తంగా ఉన్నటువంటి స్వామిజీలతో ఒక తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కేవలం గోమాతను రక్షించడం కోసమే వచ్చానని తెలిపారు. బిజెపి అధిష్టానం మునుగోడుపై పూర్తి తిష్ట వేసిందని, రాష్ట్ర నాయకులు, కేంద్ర మం త్రులు ఉన్నాగానీ బిజెపి గోమాత రక్షణలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ కంచి, రాపర్తి రవికుమార్, సుబ్రహ్మణ్య స్వామి, రాంబాబు, శివశంకర్, నాగరాజు, ఓంకార్, కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రధానం

కేతేపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త

75వ స్వతంత్ర్య భారత్ వజ్రోత్సవ కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో మండల పాఠశాల స్థాయి క్రీడోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఫ్రీడమ్ కప్ క్రికెట్ క్రీడోత్సవాల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రభుత్వం అంగరంగ వైభవంగా జాతీయ స్ఫూర్తిని చాటేలా నిర్వహించిందన్నారు. విద్యార్థుల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపిపి పెరుమాళ్ల శేఖర్, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలత సురేష్, ఎంపిటిసిలు జటంగి వెంకన్న, దాచేపల్లి నర్మద, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంఈవో మేక నాగయ్య, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మండల క్రీడల ఇంచార్జి గణేష్, వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, సిఆర్‌పిలు మల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు కేసిఆర్

ఆత్మకూర్(ఎం), ఆగస్టు 25 ప్రభాతవార్త :

రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక స్థితులను మెరుగుపర్చడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నాడని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో గ్రామాల సమగ్రాభివృద్ధికి మరింతగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మకూర్ మండలంలో 972 మందికి పెన్షన్‌లు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పిటిసి కె.నరేందర్‌గుప్త, తహశీల్దార్ ఎం.జయమ్మ, వైస్ ఎంపిపి బి.పద్మ, ఎంపిడిఓ ఆవుల రాములు, స్థానిక సర్పంచ్ జె.నగేష్, ఎంపిటిసిలు యాక కవిత, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ లగ్గాని రమేష్, మండల టిఆర్‌ఎస్ అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు టిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎండిన మెట్ట పంటల పరిశీలన

వేములపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:

గత కొంతకాలంగా వర్షాలు లేక ఎండిపోయిన మండల పరిధిలోని పలు గ్రామాల్లోని మెంట పంటలను వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధనశిధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది ముందుగా వర్షాలు కురవడంతో అన్ని రకాల మెంట పంటలను రైతులు ముందుగా సాగు చేయడం జరిగిందన్నారు. పంటలు పెరిగి వస్తున్న సమయంలో వర్షాలు లేకపోవడంతో కంది, పెసర, పత్తి తదితర మెంట పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎదుగుదల లేక పంటలు దిగుబడి తగ్గే అవకాశం ఉందని మెంట పంట వేసిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎండ్ల శ్రీనివాస్, కందుల వెంకట్‌రెడ్డి, కొణతం వెంకట్‌రెడ్డి, నాగలక్ష్మి, నాగమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కంచర్ల పుట్టిన రోజు వేడుకలు

మునుగోడు రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను గురువారం పులిపలుపుల గ్రామంలో యువజన నాయకులు పగిళ్ల రాములు గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కుంభంపాటి సైదులు, జనగాం నర్సింహ, లింగస్వామి, స్వామి, రవి, రాజు, నాగారాజు, కిరణ్, సతీష్, వెంకట్, శివ, అశోక్, జగన్, శ్రీకాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామగ్రామాన బలోపేతం చేయాలి



మర్రిగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల బిల్లును సాధించుకోవడానికి మాదిగ జాతి మరో పోరాటానికి సిద్దం కావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్రిగూడ మండలంలోని గ్రామగ్రామాన ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి నూతన నిర్మాణంతో యువతకు భాద్యత ఇస్తూ ఉద్యమంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. గత 28 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి నూతనంగా వచ్చే యువతను మరో పోరుకు సిద్దం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎంఎస్‌పి మండల ఇంచార్జి జిల్లా తిరుమలేష్, గ్యార శ్రీనివాస్ మాదిగ, ముదిగొండ రమేష్, జిల్లా పాండు, దామర వెంకటేష్, గ్యార రవి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి



మర్రిగూడ, ఆగస్టు 25 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని వైఎస్‌ఆర్‌టిపి నియోజకవర్గ ఇంచార్జి ఎండి రహీం షరీఫ్, రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్యగౌడ్‌లు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామల్లో పూర్తిగా పాడై గుంతలమయంగా మారిన రోడ్లను వైఎస్‌ఆర్‌టిపి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే ప్రతి గిరిజన తండాకు బిటి రోడ్లు వేయిస్తామని చెప్పిన సిఎం కెసిఆర్ మునుగోడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్లు పాడై పోయి ఏళ్లు గడుస్తున్నా మరమ్మత్తులు చేపట్టపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నియోజకవర్గంలో దెబ్బతిన్న బిటి రోడ్లన్నింటిని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఆర్‌టిపి మండల అధ్యక్షుడు ఎండి వాహిద్‌భాయి, బైకని నరేందర్‌యాదవ్, కర్నాటి ముఖేష్‌గౌడ్, బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో గేదెల కోసం వెళ్లి వ్యక్తి మృతి

మాడ్గులపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త:

చెరువులో ఉన్న గేదెలు తోలుక వచ్చేందుకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన తూముల లింగారావు(62) అనే వ్యక్తి గేదెలను మేపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ప్రతిరోజు మాదిరి బుధవారం సాయంత్రం చెరవులోకి వెళ్లిన గేదెలను బడ్డుకు తోలుక వచ్చేందుకు చెరువులోకి దిగాడు. గేదెలు చెరువు మధ్యలోకి వెళ్లడంతో అతను వాటి వెనకాల వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు నీటిలో వెతికి మృతదేహాన్ని వెలికి తీశారు. లింగారావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## అర్హులందరికీ ఆసరా పింఛన్ పంపిణీ



లబ్ధిదారులకు పింఛన్ కార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దఅడిశర్లపల్లి,ఆగష్టు25,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబంలో ఆనందాన్ని చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు.గురువారం నాడు మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్‌లో 1662 మంది లబ్ధిదారులకు మంజూరైన నూతన ఆసరా కార్డులను ఎమ్మెల్యే రవిందర్‌కుమార్ చేతుల మీదగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని అన్నారు.అర్హులైన ప్రతి ఒకరికి తెలంగాణ రాష్ట్రంలో ఆసరా పథకం ద్వారా పించన్లు పంపిణి చేయడం జరుగుతుంది,ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు.పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి.వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మ,స్థానిక సర్పంచ్ గోర్ల సైదవ్వ,శ్రీనివాస్,పిఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీను,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు మేగావత్ బన్సిలాల్,ఎంపిడివో మోహన్‌రెడ్డి,తహశీల్దార్ ఆంజనేయులు, అన్ని గ్రామల సర్పంచులు,ఎంపిటీసీలు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ ఎమ్మెల్యే కంచర్లకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిజివో



**నల్లగొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మోజీవోద్దీన్, అసోసియేట్ అధ్యక్షులు ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యాక్షుడు పి.శ్రీనివాస్, కోశాధికారి యాకుబ్‌నాయక్, సంఘం కార్యవర్గ సభ్యులు యాదన్‌కుమార్, అమరేందర్, డా.సందీప్, ఉదయ్‌నాయక్, సురేష్‌నాయక్, పర్వేజ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టుమెట్రిక్ సాల్కర్‌షిఫ్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**నల్లగొండ, ఆగస్టు 25 ప్రభాతవార్త:**

2022-23 విద్యా సంవత్సరానికి పోస్టు మెట్రిక్ సాల్కర్ షిప్‌ల కోసం నల్లగొండ జిల్లాలోని బిసి, ఈబిసి విద్యార్థుల నుండి దరఖాస్తులను అహ్వానించనైనదని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.పుష్పలత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హతను బట్టి పోస్టుమెట్రిక్ కోర్సులు చదువుతున్న ఇంటర్, డిగ్రీ, పిజీ, వృత్తి విద్యా కోర్సులు, రెన్యూవల్, ప్రెష్ విద్యార్థిని, విద్యార్థులు వారి వివరాలను ఈపాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. సంబందిత తల్లిదండ్రుల విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, యజమాన్య ప్రతినిధులు ఈ పాస్ వెబ్‌సైట్ ద్వారా తమ కళాశాల విద్యార్థిని, విద్యార్థుల వివరాలను నమోదు చేయించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పుష్పలత కోరారు.

## మహిళా సంఘాల మద్దతు

**రాజాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

రఘునాథపురం మండలం కోసం దీక్ష చేస్తున్న జేఏసీ నాయకులకు గురువారం చల్లూరు, రఘునాథపురం మహిళా సంఘాల వారు దీక్షకు సంఘీబావం తెలుపుతూ పాల్గొన్నారు. బీవీహెచ్‌పీఎస్ కార్యనిర్వాక కార్యదర్శి గుజ్జ అశోక్, సంఘీబావం తెలిపిన వారిలో ఉన్నారు.

# విఆర్ఎలకు వెన్నంటి ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చౌటుప్పల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

విఆర్ఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు వారికి వెన్నింటి ఉంటూ ఉద్యమాలను మరింత ఉద్రుతం చేస్తామని మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. విఆర్ఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విఆర్ఎల సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన 32వ రోజు నిరవదిక దీక్షా శిబిరాన్ని గురువారం రాజగోపాల్‌రెడ్డి సందర్శించి విఆర్ఎలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, వారికి అసెంబ్లీ, ప్రగతి భవన్ సాక్షిగా సిఎం కేసిఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామనగోని శంకర్, ఉబ్బు వెంకటయ్య, మొగుదాల రమేష్‌గౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఉప్ప ఆంజనేయులు, పోలోజు అనిల్ కుమార్, పోలోజు భాస్కరాచారి, ఎర్రగోని లింగస్వామి, వెంకటేశం, విఆర్ఎల సంఘం నాయకులు కొమ్ము నర్సింహా, కానుగు శ్రీనివాస్, పెరుమాండ్ల భిక్షపతి,



సుక్క పారిజాత, అన్నెబోయిన మమత, చింతల జ్యోతి, మారుపాకల కరుణాకర్, సుగ్రీవులు, కల్పన, జైహింద్, నర్సింహా, కోటయ్య, సాయన్న, బాలరాజు, అంజయ్య, రేణుక, రాధిక, శ్రీకాంత్, రాజశేఖర్ తదితరులున్నారు.

## సంక్షేమ పథకాలతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం



తండ నారాయణగౌడ్‌కు పెన్షన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మోటకొండూర్, ఆగస్టు 25 ప్రభాతవార్త :**

కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాద్యమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో 57 సంవత్సరాలు నిండిన అర్హులైన వారికి నూతన ఆసరా పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ద్యేయమని అన్నారు. ప్రస్తుతం మంజూరైన వాటితో కలిసి మండలంలో 5018 పెన్షన్‌దారులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపిపి పైళ్ళ ఇంధిరా సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి ఇల్లందుల మల్లేశ్, ఎంపిఓ కిషన్, సూపరింటెండెంట్ యశోధ, కోఆప్షన్ మెంబర్ బురాన్, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, గ్రామ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు భూమండ్ల సుదీర్, అనంతుల జంగారెడ్డి, పన్నాల నవీన్‌రెడ్డి, బీస కృష్ణంరాజు, వివిద గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నేరస్తులకు రెండేళ్ల జైలు శిక్ష

**కోదాడ రూరల్, ఆగస్టు 25 ప్రభాతవార్త**

ఈ ఏడాది మే 3వ తేదీన కొమరబండ కెఎల్‌ఆర్ ఎవెన్యూలోని సిరివ్వ కాలురామ్‌కు గల కిరాణ దుకాణంలో దొంగతనం జరిగి రెండు తులాల చెవి దిద్దులు, మూడు తులాల వెండి పట్టీలు, వివో సెల్‌ఫోన్, కొంత నగదును దొంగలు దొంగిలించుకుపోయారని భాదితుడు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేయగా ఎస్ఐ సాయిప్రశాంత్ విచారణ చేపట్టి అట్టి దొంగతనానికి పాల్పడిన అనుమోలు పవన్, కొప్పుల నవీన్, ఉప్పతల శివలను పట్టుబడి చేసి రిమాండ్‌కు తరలించగా వారిని పిటి వారెంట్‌పై కోర్టులో హాజరుపర్చి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి ఎండి గౌస్‌పాషా వాదనలు వినిపించగా కోదాడ అదనపు ప్రధమ శ్రేణి న్యాయాధిపతి ప్రియాంక సాక్షులను విచారించి నేరస్తులకు ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 100 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని యెడల 30 రోజుల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పు వెల్లడించినట్లు రూరల్ ఎస్ఐ సాయిప్రశాంత్ తెలిపారు.

## మహాసంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

**రాజాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఈ నెల 27న హన్మకొండలో ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలని రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజాసంగ్రామ యాత్రతో టీఆర్ఎస్‌లో వణుకు వచ్చిందని రాజు అన్నారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ఈ నెల 27న హన్మకొండ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు కేంద్ర మంత్రి జెపి నడ్డా హాజరు అవుతున్నట్లు చెప్పారు. ముగింపు సభ విజయవంతం చేయాలని బీజేపీ శ్రేణులకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**భూదాన్‌పోచంపల్లి, ఆగస్టు 25 ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమ తమ ద్యేయంగా టిఆర్ఎస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పరిచేస్తున్నారని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం పురపాలక కేంద్రంలోని బాలాజి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్‌ల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. గతంలో కెసిఆర్ ఇచ్చిన హామి మేరకు 57 సంవత్సరాలు నిండిన లబ్దిదారులకు పెన్షన్‌లను పంపిణి చేశారు. ఈ పథకం ద్వారా రైతులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, నేతన్నలు, చేనేత కార్మికులకు పెన్షన్‌లను పొందడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ముందుకెళ్తుందన్నారు. అనంతరం విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని విఆర్ఏల సంఘం అధ్యక్షులు ఊశయ్య సిఐటియు ఆద్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిటిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపిపి పాక వెంకటేశం, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, పిఏసిఎస్ చైర్మన్ భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, దొడ్డమోని చంద్రం, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్లు, తహశీల్దార్ వీరాబాయి, ఎంపిడిఓ బాలశంకర్, మున్సిపల్ కమీషనర్ బాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య

**భువనగిరి, ఆగస్టు 25 ప్రభాతవార్త :**

పట్టణంలోని రాయగిరికి చెందిన మేకల కృష్ణ ఆర్ధిక సమస్యలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం రాయగిరి గ్రామానికి చెందిన మేకల కృష్ణ(26) రాయగిరి రెడిమిక్స్‌లో పనిచేస్తూ బుధవారం వెళ్లిన మనిషి రాకపోవడంతో గురువారం ఉదయం బావి వద్దకు వెళ్లి చూడగా మృతిచెంది పడిఉండగా రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేచేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంధిల భాస్కర్‌గౌడ్ జన్మదిన వేడుకలు

**రాజాపేట, ఆగస్టు 25, ప్రభాతవార్త:**

ఉమ్మడి నల్గొండ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సందిల బాస్కర్‌గౌడ్ జన్మదిన వేడుకలు రాజాపేటలో ఘనంగా జరిగాయి. గెస్ట్ హౌస్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు. ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్‌కట్ చేయించారు. పూలమాలలు శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు సందిల బాస్కర్‌గౌడ్‌కు తెలియజేశారు. జర్నలిస్టు పోరం తరపున అధ్యక్షులు ఉప్పల రమేస్ సందిల బాస్కర్‌గౌడ్‌కు సత్కారం చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బేడిద వీరేశం, యువజన విబాగం మండల శాఖ అద్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.